# కథావేదిక

**ఆంధ్రభూమి-ఆటా పోటీలో ఎంపికైన కథలు ఈ నెల ప్రత్యేకం**


గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో సున్నా శాతం ఫలితంతో చతికిలబడిన వెర్రివానిపాలెం ప్రభుత్వ పాఠశాల ఈ సంవత్సరం నూరుశాతం ఫలితంతో కాలర్ ఎగరేసింది.

ఆ చరిత్రను సువర్ణాక్షరాలతో అదీ కుదరకపోతే రాగి అక్షరాలతో లిఖించాలి. కానీ అదీ కుదరలేదు.

మాస్టార్లు బ్లాక్‌బోర్డు మీద రంగుసుద్ద ముక్కలతో ఆ విషయం రాసుకుని సంతృప్తిపడగా, హెడ్మాస్టర్ స్కూలు ఎగ్గొట్టి ఊరంతా తిరిగి అందరి చెవులూ

## కాపీ చెయ్యడం కూడా రాదా?

**- ప్రఫుల్లచంద్ర**



మెలేసి తన ఘనత చాటుకున్నాడు.

ఏవో పనులమీద తిరగడం తప్ప మాస్టార్లు ఏనాడూ పాఠాలు చెప్పకపోయినా అంత మంచి ఫలితం రావడంతో కొందర్ని ఆశ్చర్యపరచగా, గుట్టు తెలిసిన మరికొందరు గుంభనంగా నవ్వుకుని 'ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మీకే' అని జోక్ చేసారు.

ఘనత వహించిన ఆ పాఠశాల నుంచి కొట్టుకొచ్చినవాడే బంబా (బంగారుబాబు).

పరీక్షల్లో తొంభై ఆరుశాతం మార్కులు రాగా తన సమర్థత మీద గట్టి నమ్మకం ఏర్పడి పట్నంలో ఇంటర్ చదవాలని బంబా ఉబలాటపడగా తల్లి సావిత్రి వంతపాడింది.

సావిత్రి అన్నయ్య సంగమేశం పట్నంలో పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు. వాళ్ళబ్బాయి చైతన్య కూడా పది పాసయ్యాడు. ఇద్దరూ ఇంటర్‌లో చేరి చేదోడువాదోడుగా చదువుకుంటే బంబా బాగుపడతాడని ఆమె ఆశ.

## వివాహం

"రాజూ! నువ్వు పెళ్లెందుకు చేసుకున్నావు?"

"సుఖసంతోషాల కోసం.

"మరిప్పుడు విడాకులెందుకు తీసుకుంటున్నావు?"

"పోగొట్టుకున్న సుఖసంతోషాలను మళ్లీ పొందేందుకు."

## ఉత్తరం

"సార్! మీకు ఉత్తరం వచ్చిందండీ" అన్నాడు గుమస్తా.

కోపిష్టి యజమాని చిరాకుగా "ఆ వచ్చిన ఉత్తరం ఏ వెధవ కోసం?"

"మీ కోసమేనండీ."

"అసలు ఆ ఉత్తరం రాసిన వెధవ ఎవడు?"

"మీ నాన్నగారేనండి" అన్నాడు గుమస్తా వినయంగా.


## చివరి సీను

"మీరిప్పుడు ఈ కొండపైనుండి క్రిందకు డైవ్ చేయాలి" అన్నాడు డైరెక్టర్ హీరోతో.

"నేను ఈ కొండపైనుండి దూకి దెబ్బలు తగిలి చనిపోతేనో..." అనుమానం వ్యక్తం చేసాడు హీరో.

"మరేం ఫర్వాలేదు. ఈ సినిమాకి ఇదే ఆఖరి సీను" హుషారుగా అన్నాడు డైరెక్టర్.

-పి.కృష్ణమూర్తి




చెల్లెలు ఉత్తరం రాస్తే కాదనలేని సంగమేశం కుర్రవాడిని తీసుకుని రమ్మని జవాబు రాసాడు.

కొడుకుని వ్యవసాయంలో పెడదామనుకున్న రాఘవయ్యకింక తప్పలేదు.

***

నిగనిగలాడే మొజాయిక్ ఫ్లోరింగ్, పిల్లలకొక బెడ్‌రూం, పెద్దలకొకటి, గెస్ట్‌రూం, పెద్దహాలు, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్‌లతో లక్ష్మీ విలాసంలాగా వుంది సంగమేశం ఇల్లు.

రాఘవయ్య దంపతుల్ని సాదరంగా ఆహ్వానించారు సంగమేశం దంపతులు.

బంబా తమ ఇంట వుండి చదువుకుంటాడని ముందుగానే తెలిసిన వివేక, చైతన్యలు స్నేహహస్తం అందించి అతనిని తమ గదిలోకి లాక్కుపోయి స్కూలు, పాఠాలు కబుర్లలో పడ్డారు.

సౌజన్య కిచెన్ డ్యూటీలో ప్రవేశించగా మగవాళ్లిద్దరూ బెడ్‌రూంలో లోకాభిరామాయణం ప్రారంభించారు.

అక్కడో కబురు, ఇక్కడో మాట చెబుతూ మూడుగదులూ చుట్టబెడుతోంది సావిత్రి.

పిల్లల గదిలోని టీవీలో పాఠం వస్తోంది. రంగురంగుల పాములు, రకరకాల పాములు వాటి అలవాట్ల గురించి ఇంగ్లీషులో వస్తున్న వ్యాఖ్యానాన్ని తెలుగులో బంబాకి చెబుతున్నాడు చైతన్య.

అలాగే నిలబడి చూస్తుండిపోయింది సావిత్రి.

పట్నం పిల్లలు వివేక, చైతన్యలు చక్కగా ముద్దుగా గాజుబొమ్మల్లాగా అందంగా ఉన్నారు. ముఖ్యంగా చైతన్య ఉంగరాల జుట్టు, విశాల ఫాలం, తెలివైనకళ్లతో ఆకర్షణీయంగా ఉన్నాడు. వాళ్ల పక్కన తన కొడుకు కాకిలా ఉన్నాడు.

సావిత్రి మనస్సు చివుక్కుమంది.

అయితే పట్నం పిల్లలకు చదువుకునే అవకాశాలెన్నో. టీవీలు, కంప్యూటర్లు, చక్కని బిల్డింగ్‌లు. కానీ చైతన్యకు ఎనభై ఐదుమార్కులే వస్తే తన కొడుక్కి తొంభై ఆరు.

ఆమె గుండె ఆనందంతో రెపరెపలాడింది. పరుగున కిచెన్‌లోకి వెళ్లి సౌజన్య వద్ద, బెడ్రూంలోని అన్నయ్యవద్ద, పక్కగదిలోని పిల్లలవద్దా ఈ తేడా ఎత్తి చూపింది.

అన్నయ్య ఆత్మగౌరవాన్ని కాపాడవలసిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది కాబోలు "కాపీ కొడితే ఎక్కువ మార్కులే వస్తాయి" అంది వివేక రోషంగా.

ఆ రోషం ముచ్చటగా అనిపించి "మరి మీ అన్నయ్యకు కాపీ కొట్టడం కూడా రాదా?" అంది సావిత్రి కవ్వింపుగా.

వివేక సమాధానం చెప్పకుండా కొరకొరా చూస్తూ ఉండిపోయింది.

"అబ్బో అన్నయ్యంటే ఎంత ప్రేమ?" చటుక్కున వివేకను ఎత్తుకుని బుగ్గలను పుణికింది సావిత్రి.

***

తీరిక చిక్కినప్పుడల్లా పిల్లల తెలివితేటలకు పరీక్ష పెట్టడం సంగమేశం అలవాటు.

బంబాని ఆయన చేతిలో పెట్టిన రాఘవయ్య దంపతులు స్వగ్రామం వెళ్లిపోయాక చైతన్య, బంబాలను దగ్గర కూర్చోబెట్టుకుని "పరగోడు అంటే ఏమిటి?" అడిగాడు సంగమేశం.

"పరాయివాళ్ల గోడు" ఠక్కున చెప్పేసాడు బంబా.

'ఒళ్లంతా చెమటకాయలతో చికాకుగా వుంది. పౌడర్ చల్లుకుని ఉపశమనం పొందాను' అనే వాక్యాన్ని ఇంగ్లీషులో రాయమన్నాడు.

'ఆల్ బాడీ చెమట ఫ్రూట్స్. పెయినింగ్. పౌడర్ పోరింగ్ అండ్ ఉపశమనం గాట్'

బంబా రాసింది చదివాక సంగమేశానికి నిజంగానే చెమట పట్టేసింది.

నిజానికి చెమటకాయలు అనడానికి సరైన ఆంగ్లపదం లేదు. ప్రిక్లీహీట్ అంటూ ఉంటారు. ఆ మాట ఉపయోగించి చైతన్య రాసిన వాక్యం బాగానే వుంది.

బంబా కంటే తన కొడుకు ఎన్నో రెట్లు నయం. అయినా వాడికి ఎక్కువ, చైతన్యకు తక్కువ మార్కులు.

అలా వుంది నేటి విద్యావిధానం, గంగాధరంలాంటి మాస్టార్ల నిర్వాకం అనుకుంటూ ఉండగానే సాక్షాత్తూ గంగాధరమే వచ్చాడు. ఆయన్ని చూడగానే పిల్లలిద్దరూ లోనికి పోయారు.

గంగాధరం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు, సంగమేశానికి బాల్యమిత్రుడు.

రోజూ ఇద్దరూ కలుసుకుని అనేక విషయాలు చర్చించుకుంటారు.

బంబా పండిత వాక్యం చదివి గంగాధరం నవ్వుతుంటే "నవ్వకు. నాకు ఒళ్ళు మండిపోతోంది. ఆ పండితుడికి తొంభై ఆరు శాతం మార్కులొచ్చాయి తెలుసా? మావాడికంటే ఎక్కువ" అన్నాడు సంగమేశం కఠినంగా.

గంగాధరం నవ్వు ఆగిపోయింది.

ఆయనకూ తెలుసు చైతన్యకు అన్యాయం జరిగిందని. నిజానికి ఈ మధ్యంతా వాళ్లిద్దరి మధ్యా లోపభూయిష్ట విద్యావిధానం మీదా, మాస్టార్ల బాధ్యతారాహిత్యం మీదా వాదోపవాదాలే. ప్రభుత్వం ఎన్ని రూల్స్ పెట్టినా పరీక్షల్లో కాపీలు జరుగుతూనే వున్నాయి. కొందరు మాస్టార్లు బాధ్యతారహితంగా పేపర్లు దిద్దడమూ జరుగుతూనే వుంది. ఈ సంవత్సరం అవి శృతిమించాయి.

ప్రతి పాఠశాల సాధించవలసిన ఫలితాల శాతాన్ని ప్రభుత్వం నిర్ణయించి ఆ శాతం తగ్గితే ఖబడ్దార్ అంటూ మాస్టార్లను హెచ్చరించడమే అందుకు కారణం.

"ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలెప్పుడూ తక్కువే. ప్రభుత్వం హెచ్చరించడం న్యాయమే కదా" అన్నాడొకసారి సంగమేశం.

దాంతో ఆవేశం ముంచుకొచ్చి లెసన్ పీకాడు గంగాధరం.

ప్రభుత్వ పాఠశాలల్లో చేరేది ఎక్కువగా పేద విద్యార్థులే.

వాళ్లకి కడుపునిండా తిండి ఉండదు. ఇంట్లో చదువుకునే అవకాశమే ఉండదు. పుస్తకాలు కొనుక్కోలేరు. స్కూళ్లల్లో బెంచీలు, కుర్చీలు ఉండవు. చివరకు సుద్దముక్కలూ ఉండవు.

అన్ని సబ్జెక్టులకూ మాస్టార్లు ఉండరు. పైగా ఓటరు లిస్టులు, ఎన్నికలు, జనాభా లెక్కలు, కుక్కల కాకుల లెక్కలూ మాత్రమేకాక చదువుల పండుగలు, అక్షర సంక్రాంతులు, జన్మభూములు, పచ్చదనం పరిశుభ్రత, దిబ్బా దిరుగుండం, నీ శ్రాద్ధం నా శ్రాద్ధం...అన్నింటికీ మాస్టార్లే. ఈ దిక్కుమాలిన పనులవల్ల రెండువందల నలభై రోజులు పాఠాలు చెప్పవలసిన మాస్టార్లకు వందరోజులు కూడా దక్కడంలేదు.

ఈ సమస్యలూ, పరిస్థితులూ తెలియని ప్రతి నిలువుగాడిదా, ప్రయివేటు పాఠశాలల ఫలితాలతో ప్రభుత్వ పాఠశాల ఫలితాలు పోల్చి ఎద్దేవా చేయడమే.

సమస్యల్ని పరిష్కరించని ప్రభుత్వం ఫలితాలు పెంచకపోతే ఖబడ్దార్ అంటుంది. డొక్క చింపి డోలు కడతామని అధికారులేమో మాస్టార్లమీద వీరంగం.

తమ డొక్కల్ని రక్షించుకోవడానికి మాస్టార్లు మాస్ కాపీయింగ్ ప్రోత్సహించక తప్పలేదు.

పేపర్లు దిద్దేవాళ్ళు తమ హృదయాల్ని విశాలంగా సాగదీసుకుని విద్యార్థి ఏం రాసాడో చదవకుండానే ఉదారంగా మార్కులు వేయక తప్పలేదు. అందుకే బంబాకి అన్ని మార్కులు.

అయితే ఖచ్చితమైన పాఠశాలలు, నిజాయితీపరులైన మాస్టార్లు లేకపోలేదు.

అలాంటి పాఠశాలల్లో పరీక్షలు రాసి నిజాయితీపరుల చేతికి పేపర్లు వెళ్లిన విద్యార్థులు దురదృష్టవంతులే. వాళ్లకు మార్కులు ఖచ్చితంగా సమర్థతకు తగినట్లు వస్తాయి చైతన్యలాగా. సహజంగానే కాపీ రాయుళ్లకంటే వీళ్లకి తక్కువ మార్కులే వస్తాయి.


"అరవై నాలుగు కళల్లో కాపీ కొట్టడంకూడా ఒక కళ. మీ అబ్బాయికి ఆ కళ కూడా నేర్పించి ఉండాల్సింది" జోక్ చేసాడు గంగాధరం ఆ రోజు.

"ద్రోహీ! నీ వృత్తికే ద్రోహం చేస్తున్నావురా. మాస్టారివయ్యుండి ఇదా నీ



## కైఫ్ ఆశలు

చూడగానే కైపెక్కించే అందాల తార కత్రినా. ఇప్పుడు ప్రేక్షకులతో పాటూ దర్శకుల్ని కూడా బాగా ఇంప్రెస్ చేస్తోంది. రాజ్ కుమార్ సంతోషి కొత్త చిత్రం ది ఫ్యామిలీ కోసం ఆమె బాగా శ్రమపడుతోంది. ఈ చిత్రంలో ఓ ప్రముఖపాత్ర పోషిస్తున్న కత్రినా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తోంది. ఇప్పటికే యాడ్స్‌తో అందర్నీ అలరించిన కత్రినా తన అందాల్ని ఆరబోస్తూనే అభినయానికి కూడా ప్రాధాన్యతనిస్తోంది.



సలహా?'' సంగమేశం స్వరంలో సగం జోక్, సగం బాధ.

"మాస్ కాపీయింగ్ అయితేనేం తమ పిల్లలు మంచి మార్కులతో పాస్ అయినందుకు తల్లిదండ్రులు హ్యాపీ. రికార్డు ఫలితాలొచ్చినందుకు మాస్టార్లు, అధికారులూ, మంత్రులూ హ్యాపీ. నువ్వొక్కడివే సణుగుతున్నావ్'' కవ్వించాడు గంగాధరం.

ఆయన చెప్పేది నిజమే కావచ్చునిపించింది సంగమేశంకి. ఎందుకంటే ఆంధ్ర విద్యార్థుల ప్రతిభ పెరిగిపోయిందంటూ అన్ని దిన పత్రికలూ శ్లాఘించాయి మరి.

దేశంలోని వ్యవస్థలన్నీ ఒక్కొక్కటీ కూలిపోతున్నాయి. ఇప్పుడు విద్యా వ్యవస్థ వంతు అని బాధగా మూలిగిందాయన హృదయం.

అప్పుడే మాస్టారి కోసం టీ తెచ్చాడు చైతన్య.

టీ కప్పు అందుకుని టీపాయ్ మీద పెట్టేసి చైతన్యని దగ్గరగా తీసుకుని తల నిమిరాడు గంగాధరం.

## క్రూరజంతువు

ఆస్ట్రేలియాలో చారల టాస్మేనియన్ తోడేలు ప్రపంచంలో మిక్కిలి క్రూరమైన జంతువు. ఇది శరీరానికి అడుగున తన కడుపు భాగంలో వుండే సంచీలో చిన్న పిల్లను పెట్టుకుని సంరక్షిస్తుంది. ఆస్ట్రేలియా టాస్మేనియా ద్వీపంలో ఎవరూ ప్రవేశించలేని కొండ ప్రదేశాలలో ఇవి వుంటాయి.

## ప్రాచీన శిలా చిత్రాలు


ఆస్ట్రేలియాలో టాస్మేనియా మాక్స్‌వెల్ నది గట్టుమీద పురావస్తు శాస్త్రజ్ఞులు ఆదికాలపు శిలా చిత్రాలను కనుగొన్నారు. ఎర్ర జేగురు వర్ణంలో మానవుని చేతులు చిత్రించబడి ఉన్నాయి. బ్రహ్మాండమైన సున్నపురాతి గుహలలో పై కప్పు భాగంలో ఈ చిత్రాలు కనిపించాయి. ఇది అధమపక్షం 14 వేల సంవత్సరాలకు పూర్వం చిత్రించబడింది.

-రాంబాబు

## విడ్డూరపు రోగి

తైవాన్‌లో ఒకతనికి ఏదో రోగానికి డాక్టర్లు మందిచ్చారుట. కొన్నాళ్ళు పోయాక ఆ రోగం నయం కావడం మాట అటుంచి అతనికి మరో కొత్త రకం బాధ ఎదురైందిట. అతన్ని పరీక్షలు చేసి రకరకాల ప్రశ్నలువేసి అసలు విషయం కనుక్కున్నారు డాక్టర్లు. అతి తెలివిగల ఆ రోగి ఇన్నాళ్ళుగా మాత్రలపైనున్న అల్యూమినియం రేపర్‌తోసహా మింగుతున్నాడుట. అదీ సంగతి!

-శటవర్తి




"స్నేహంకొద్దీ మీ నాన్నని దబాయిస్తున్నానుగానీ నీ ఎదుట నా తల వాలిపోతున్నది బాబూ. మాస్టార్లం మేం చేస్తున్నది తప్పే'' ఆయన స్వరంలో పశ్చాత్తాపం ధ్వనించింది.

***

పట్నంలో తేజా కాలేజీకే డిమాండ్ ఎక్కువ. దాని అధినేత శేషారావు. అతడు చదివింది బియే మాత్రమే.

కర్ర పెత్తనం చేయడంలో ఘటికుడు. కాలేజీ పెట్టాక పెద్ద పెద్ద డిగ్రీలు చాలానే సంపాదించాడు.

పట్నంలో అన్ని కాలేజీల పద్ధతి ఒకటే. పదో క్లాసులో మంచి మార్కులొచ్చిన విద్యార్థుల్ని ఏ సెక్షన్‌లో వేస్తారు. దాన్ని స్టార్ బ్యాచ్ అంటారు. పెద్ద పెద్ద జీతాలు తీసుకునే ఘనాపాఠీ లెక్చరర్లు వాళ్లని సానపట్టి, బుర్రలు బద్దలు కొట్టి మరీ పాఠాలు ఎక్కిస్తారు.

సాధారణంగా స్టార్ బ్యాచ్‌లో వాళ్లకే ఇంజనీరింగ్ ర్యాంక్‌లొస్తూ వుంటాయి.

తక్కువ మార్కులు వచ్చినవాళ్లని ఇతర సెక్షన్‌లలో సర్దుతారు. వీళ్లను సానబట్టడం అంటూ ఉండదు.

మూడువేలు జీతగాళ్ళు ఆషామాషీగా పాఠాలు చెప్పిపోతూ వుంటారు. వీళ్లకు ర్యాంక్ రావడం కష్టమే. ఫీజులు మాత్రం అందరి నుంచీ ఒకే విధంగా గుంజుతారు.

ఇద్దరు పిల్లల్ని తీసుకుని తేజా కాలేజీకి వెళ్లాడు సంగమేశం. సంతలాగా అక్కడ జనం.

పరిసర గ్రామాల నుంచి పిల్లలతో వచ్చిన తల్లిదండ్రులు పెట్టే బేడాతో కాంపౌండ్ అంతటా కాందిశీకుల్లాగా కనిపిస్తున్నారు. హాలునిండా బోలెడు కౌంటర్లు. వాటి ఎదుట బారులు తీరిన విద్యార్థులు... హాస్టల్ సీటుకోసం కొందరు, సర్టిఫికెట్లు చెక్ చేయించుకుంటూ కొందరు, పుస్తకాల కోసం ఇంకొందరు.

స్టార్ బ్యాచ్‌లో సీటు దొరకలేదని కొందరి బాధ, ఏదో సీటు దొరికిందిలే అని కొందరి సంతృప్తి, ఈ కాలేజీలో సీటు దొరికితే చాలు ఇంజనీర్ అయిపోయినట్లే అని మరికొందరి ఆశ.

రెండుగంటలపాటు క్యూలో నిలబడి చివరకు ప్రిన్సిపాల్ గదిలోకి చేరాడు సంగమేశం పిల్లలతో. అక్కడొక తండ్రీ కొడుకూ. పల్లెటూరి ఆసామిలాగా కనిపిస్తున్న తండ్రి తన కొడుక్కి స్టార్ బ్యాచ్‌లో సీటు ఇమ్మని ప్రిన్సిపాల్ శేషారావుని బ్రతిమాలుతున్నాడు.

వీల్లేదు పొమ్మని శేషారావు కసిరి కొడుతున్నాడు. తండ్రి సాష్టాంగపడడానికి కూడా సిద్ధంగా ఉన్నాడు.

"కుదరదంటే వినవేం? బుద్ధిలేదా? అర్థం కాదా? మా కాలేజీలో ఏదో ఒక సీటు దొరికినందుకు సంతోషించు'' గదమాయిస్తున్నాడు శేషారావు.

ఖిన్న వదనంతో నిరాశగా వాళ్ళు వెళ్లిపోయారు.

ఎక్కడైనా సరే డబ్బు ఇచ్చేవాడిది పైచేయిగా వుంటుంది. పుచ్చుకునేవాడు వినయంగా పడి వుంటాడు. కానీ విచిత్రం. ఇక్కడ పరిస్థితి రివర్స్.

బంబాకి స్టార్ బ్యాచ్‌లో సీటు దొరికింది కానీ చైతన్యకు డి సెక్షన్.

వాడికి కూడా స్టార్ బ్యాచ్ ఇమ్మని సంగమేశం బ్రతిమాలినా శేషారావు కుదరదన్నాడు.

ఏ పరిస్థితిలో చైతన్యకు తక్కువ మార్కులు వచ్చాయో వివరించి "కావాలంటే మీరొక టెస్టు పెట్టి మావాడిని పరీక్షించండి'' అన్నాడు సంగమేశం.

"సారీ! మన పట్నంలోనే కాక నాలుగు జిల్లాల్లో మాది ఏ వన్ కాలేజీ. ఖచ్చితంగా రూల్స్ పాటించి క్రమశిక్షణలో పెడతాం. కాబట్టే మాకా పేరు. రూల్స్ ప్రకారం డిసెక్షన్ తప్ప మరొకటి ఇవ్వడం కుదరదు. మీవాడు నిజంగా

తెలివైనవాడే అయితే డిసెక్షన్‌లో ఉన్నా రాణిస్తాడు. దిగులు ఎందుకు?'' శేషారావు స్వరంలో చిరాకు ధ్వనించింది. పైగా 'కాపీ కొట్టడం కూడా చేతగాని చవట' అని గొణుక్కున్నాడు.

ఆ గొణుగుడు స్పష్టంగానే వినిపించి సర్రున కుర్చీలోంచి లేచారు తండ్రీ కొడుకూ.

తన పొరపాటు అర్థం అయింది కాబోలు "వెళ్లిపోతున్నారా? సీటు వద్దా?'' గాబరాగా అడిగాడు శేషారావు.

"కాపీ కొట్టడం కూడా చేతగాని చవటలకిక్కడ సీటు దొరకదుకదా. వద్దులే. అయినా కాపీ కొట్టి పాస్ అవడానికి నీకు ఇరవై వేలు ఫీజు ఎందుకివ్వాలిరా చవటా?'' తండ్రీ కొడుకూ, ఆ వెనుక బంబా బయటకు నడిచారు.

★★★

ఇంట్లో అడుగుపెడుతూనే తన గదిలోకి దూసుకుపోయి తలుపులు బిగించి మంచంమీద పడి వెక్కివెక్కి ఏడ్చేసాడు చైతన్య. జరిగిన అవమానాన్ని తట్టుకోలేకపోతున్నాడు.

కదిలిస్తే చాలు కన్నీటి వరద గేట్లు తెరుచుకుంటాయని ఎవరూ ఆ గది ఛాయలకు పోలేదు.

ఓ గంట పోయాక గది తలుపులు తెరిచి బయటకెళ్లాడు. అరగంటలో తిరిగి వచ్చి గదిలో దూరాడు. ఎవరితోనూ మాట్లాడలేదు.

కొడుకు ప్రవర్తన విచిత్రంగా అనిపించి ఐదు నిముషాలు పోయాక కిటికీలోంచి చూసి "బాబూ'' అని గావుకేక పెట్టింది సౌజన్య.

అంతే...చైతన్య చేతిలోని పురుగుల మందు డబ్బా జారిపడిపోయింది.

అదృష్టవశాత్తు తలుపు బోల్టు పెట్టలేదు చైతన్య.

తల్లిదండ్రులూ, బంబా, వివేక లోనికి దూసుకొచ్చారు.

సౌజన్య కొడుకును హత్తుకుని కన్నీళ్ళు పెట్టుకుంది.

అమ్మ ఏడుస్తుంటే చైతన్యకూ ఏడుపొచ్చింది.

కొడుకు కన్నీళ్ళు తుడిచి తల నిమురుతూ "నీ బాధ నాకు తెలుసు బాబూ! అయితే అందుకు ఆత్మహత్య పరిష్కారం కాదురా. నిన్ను గేలి చేసి అవమానించిన అందరి నోళ్లూ మూయించడమే తగిన పరిష్కారం. నందులు అవమానిస్తే చాణక్యుడు ఆత్మహత్య చేసుకోలేదురా. వాళ్ళను నాశనం చేసి సరైన బుద్ధి చెప్పాడు.

అదే స్ఫూర్తితో ఇంటర్ పరీక్షల్లోనూ, ఆ తరువాత ఎంసెట్‌లోనూ తేజా కాలేజీలోని ప్రతి విద్యార్థికన్న మంచి మార్కులు, ర్యాంక్ సంపాదించి ఆ శేషారావుకు బుద్ధి చెప్పాలి. నీకా సత్తా వుందిరా. ఒక్క విషయం గుర్తుంచుకో. ఎంసెట్ లాంటి పోటీ పరీక్షలే తెలివితేటలకు అసలైన కొలమానాలు. అక్కడ కాపీలు జరగవు.

ఇప్పుడు కాపీ కొట్టి పాసైన వాళ్లంతా వరదలో కొట్టుకొచ్చిన కుళ్ళు కొబ్బరికాయల్లాంటి వారు. ఏదో స్థాయిలో ఏరి పారవేయబడతారు. చివరికంటా పోటీలో నిలబడి గెలిచేది నీలాంటి కొద్దిమంది నిజాయితీపరులు మాత్రమే. అయినా ఇంజనీరింగ్ ఒక్కటే జీవిత పరమావధి కాదు. పోరాడి గెలవడానికి జీవితంలో ఎన్నో అవకాశాలున్నాయి. బీ బ్రేవ్ మై బోయ్'' కొడుకు వెన్నుతట్టాడు సంగమేశం.

చైతన్య తల ఎత్తాడు. ముఖంలో కృతనిశ్చయం.

"సారీ డాడీ! అందరినీ ఏడిపించాను. ఇంక ఆత్మహత్య మాట తలపెట్టను. ప్రభుత్వ జూనియర్ కాలేజీలోనే చేరి మొదటి రోజునుంచీ ఎంసెట్ ధ్యేయంగా చదువుతాను.

ర్యాంక్ సాధించాలంటే ఖరీదైన కాలేజీల్లో చేరనక్కర్లేదు. కోచింగ్ తీసుకోనక్కర్లేదని నిరూపిస్తాను. అప్పుడు మనిద్దరం కలసి శేషారావుని ఏకిపారేసి మనల్ని గేలిచేసిన అందరి నోళ్లూ మూయిద్దాం'' అన్నాడు దృఢంగా.

కొడుకు కళ్లల్లో వెలుగుతున్న సంకల్పబలం చూసి సంతృప్తిగా నిట్టూర్చాడు ఆ కన్నతండ్రి.

కానీ అంతలోనే ఆయన గుండెల్లో ఒక ఝలక్.

తన కొడుకు రక్షింపబడ్డాడు.

కానీ కాపీరాయుళ్లకంటే తక్కువ మార్కులు తెచ్చుకుని, అవమానింపబడి, కోరుకున్న కాలేజీలో కోరుకున్న సీటు దొరక్క కుమిలిపోతున్న వందలాది ప్రతిభావంతుల సంగతేంటి?

మాస్ కాపీయింగ్ పురుగు వేళ్లను తినేసి సమాజాన్ని కూల్చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవాల్సిందేనా?

ఈ పరిస్థితికి కారణం ఎవరు? మాస్టార్లా? ప్రభుత్వమా?

★

## కవితలు

"ఆరునెలలుగా అద్దె కట్టడంలేదా? మరి మీ ఇంటి ఓనర్ ఏమీ అనడా?'' ఆశ్చర్యంగా అడిగాడు వంశీ.

"మా ఓనర్ అద్దెకోసం వస్తే నేను రాసిన కవితలు చదివి వినిపిస్తా. దాంతో ఆయన నాతో మాట్లాడాలంటేనే భయపడతాడు'' గర్వంగా చెప్పాడు రమణ.

-కె.చంద్రకళ (చెన్నై)

## సిగ్గు

"నువ్వు ఇన్నిసార్లు కోర్టుకు వస్తున్నందుకు సిగ్గుగా లేదూ'' కోపంగా అడిగాడు జడ్జి ముద్దాయిని.

"సార్! నేను కోర్టుకు అప్పుడప్పుడు మాత్రమే వస్తుంటాను. కానీ తమరు రోజూ వస్తారు కదా!'' అన్నాడు ముద్దాయి.

## పుస్తకాలు

"నాన్నా! ఈ సంవత్సరం నా కోసం మీరు పుస్తకాలు కొనక్కర్లేదనుకుంటాను'' అన్నాడు రవి.

"ఎందుకు బాబూ. స్కూలులో పుస్తకాలు ఉచితంగా ఇస్తున్నారా?'' ఆశగా అడిగాడు తండ్రి.

"కాదు నాన్నా. ఈసారి కూడా నేను ఫెయిలవుతానేమోనని అనుమానంగా వుంది'' అన్నాడు కొడుకు.

-సి.కృష్ణమూర్తి

